భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు

- ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు
- పంచాంగ శ్రవణంలో పాల్గొన్న భక్తులు
- పలు గ్రామాల్లో ఎడ్ల బండలాగుడు పోటీలు
- విజేతలకు బహుమతుల ప్రదానం

విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగను ఆదివారం మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లా కేంద్రాలతోపాటు ఆయా నియోజకవర్గాల్లో ప్రజలు ఉత్సాహంగా జరుపుకొన్నారు. ప్రజలు ఉదయం నుంచి ఆలయాల్లో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పండుగ సందర్భంగా పలు గ్రామాల్లో నిర్వాహకులు ఎడ్ల బండలాగుడు, వివిధ రకాల పోటీలను నిర్వహించారు. మరికొన్ని గ్రామాల్లో కబడ్డీ పోటీలు జరిపి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు షడ్రుచులతో పచ్చడి తయారు చేసి భక్తులకు పంపిణీ చేశారు. సాయంత్రం ఆయా ఆలయాల వద్ద పురోహితులు పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు విశ్వావసు నామసంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. - నమస్తే నెట్‌వర్క్, మార్చి 30

పాలమూరు : జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మక్తల్ : పడమటి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

దేవరకద్రలో పంచాంగ శ్రావణిని వినిపిస్తున్న పండితుడు

నారాయణపేట టౌన్ : ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో పచ్చడి పంపిణీ చేస్తున్న సభ్యులు

దేవరకద్ర రూరల్ : కౌకుంట్లలో పంచాంగ శ్రవణం తెలుపుతున్న అర్చకుడు కృష్ణమూర్తి

మరికల్ : ధన్వాడలో ఉగాది విశిష్టతను తెలుపుతున్న దృశ్యం

మరికల్‌లో దుక్కిదున్నుతున్న రైతులు

రైతన్నలు దుక్కిదున్నారు..

మరికల్, మార్చి 30 : మరికల్, ధన్వాడ మండలాల్లో ఉగాది పురస్కరించుకొని ఆదివారం రైతులు తమ గేదలకు ప్రత్యేక పూజలు చేసి దుక్కిదున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఉగాది పండుగ రోజు తొలి గాడాలు కట్టి దుక్కి దున్నితే రాబోవు కాలంలో పంటలు బాగా పండు తాయని రైతులు అభిప్రాయ పడుతున్నారు.

పల్లెల్లో 'పానీ'పాట్లు

- వేసవి ఆరంభంలోనే గ్రామీణులకు తాగునీటి కష్టాలు
- సర్వీసు బోర్లు పనిచేయక వ్యవసాయ బోర్లే దిక్కు
- కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న అధికారులు

మహ్మదాబాద్, మార్చి 30: వేసవి ఆరంభంలోనే పల్లెల్లో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. మండలంలోని సంగాయిపల్లి, బాపన్‌కుంట తండా, ధర్మాపూర్‌లో తాగునీటి కోసం ప్రజలు తంటాలు పడుతున్నారు. ధర్మాపూర్‌లో నెల రోజుల నుంచి గ్రామంలోకి తాగునీటిని సరఫరా చేసే బోరు మోటరు పాడవడంతో ఇప్పటివరకు బోరు మోటరును బాగుచేయించక పోవండతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ సమీపంలోని వ్యవసాయ బోర్ల నుంచి బిందెలతో తాగునీటిని తెచ్చుకుంటున్నారు. తాగునీటి కష్టాల గురించి గ్రామాల ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో వారం కిందట కలెక్టర్ విజయేందిర బోయి మండలంలో ఆకస్మిక పర్యటన నిర్వహించి ధర్మాపూర్, సంగాయిపల్లిల్లో తాగునీటి సమస్యలపై అధికారులతో చర్చించారు. హన్వాడ మండలం నుంచి పైప్‌లైన్ తీయాలని

వృథాగా ఉన్న బోరు మోటరు

మిషన్ భగీరథ ఏఈ అనిల్ రెడ్డి సూచించారు. గ్రామాలకు తాగునీటి సమస్యలు రాకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వారం గడుస్తున్నా ఇప్పటివరకు అధికారులు తాగునీటి సమస్యపై దృష్టిసారించక పోవడంతో రోజురోజుకు సమస్య పెరిగిపోతున్నది. ప్రజలు తాగునీటి కోసం వ్యవసాయ బోర్లను ఆశ్రయించాల్సి వస్తుంది. మిషన్ భగీరథ నీళ్లు రెండు మూడు రోజుల కోసారి రావండంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి, స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పల్లెల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

శిశు గృహంలో జిల్లా జడ్జి ఆధ్వర్యంలో వేడుకలు

ఆనాథపిల్లలతో పండుగ వేడుకలను జరుపుకొన్న జడ్జి పాపిరెడ్డి

మహబూబ్‌నగర్, మార్చి 30 : నూతన తెలుగు సంవత్సరం ఉగాది పర్వదిన వేడుకలను ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి పాపిరెడ్డి ఆనాథ పిల్లల సమక్షంలో జరుపుకొన్నారు. జిల్లా కేంద్రంలోని శిశుగృహలో ఆనాథ పిల్లల సమక్షంలో జడ్జి జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆనాథ పిల్లలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపి వారికి నూతన దుస్తులను కొనుగోలు చేసి ఇవ్వాలని సూచిస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర, సీనియర్ న్యాయవాది రవికుమార్ యాదవ్, శిశు గృహ మేనేజర్ గణేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట(అడ్డాకుల)/భూత్పూర్/దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట)/దేవరకద్ర, మార్చి 30 : అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మునగాల రవి విద్యుత్ శాఖలో ఒప్పంద కార్మికుడిగా పని చేశాడు. గత సంవత్సరంలో విద్యుత్ నియంత్రిక వద్ద మరమ్మతు చేయడానికి వెళ్లి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. అందకుగానూ విద్యుత్ శాఖకు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చొరవ తీసుకొని బాధిత కుటుంబానికి నష్టం పరిహారం చెల్లించాలని రెఫర్ చేయడంతో విద్యుత్ శాఖ నుంచి మునగాల రవి కుటుంబానికి ప్రమాదబీమా ద్వారా రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కును ఆది వారం ఎమ్మెల్యే జీఎంఆర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా భూత్పూర్ మండల కేంద్రతో పాటు అమిస్తాపూర్ గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కనీస బాధ్యత అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్‌ను శాలువాతో సన్మానించారు. చిన్న చింతకుంట మండలం నెల్లి కొడి గ్రామానికి చెందిన మౌనిక అనే విద్యార్థిని హైదరాబాద్ వీఎన్ఆర్ కాలేజీలో ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నది. అలాగే కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి అనే విద్యార్థి మల్లారెడ్డి కాలేజీలో ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. వీరికి పై చదువుల కోసం ల్యాప్‌టాప్‌లు అవసరమై ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని అడుగగా, ఆయన వెంటనే ఇద్దరికి ల్యాప్‌టాప్‌లు అందజేశారు. దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో రెండెళ్ల కిందట గ్రామంలో 65 డబుల్ బెడ్రూంలు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోవడంతో అట్టువంటి లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి రూ.1.16 కోట్ల పెండింగ్ నిధులు రావడంతో ఆది వారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, విజయమోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, షఫీఅహ్మద్, శరత్‌కుమార్ రెడ్డి, దశరథరెడ్డి, చిట్టెమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌గౌడ్, విజయ్, మశ్చందర్, నరేందర్, గోవర్ధన్‌గౌడ్, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

రంజాన్ పండుగకు పోలీసు బందోబస్తు ఏర్పాట్లు

- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, మార్చి 30 : మహబూబ్‌నగర్ జిల్లాలో రంజాన్ పండుగను పురస్కరించుకొని బందోబస్తు ఏర్పాట్లను మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి పర్యవేక్షించారు. ఆదివారం ఎస్పీ తన కార్యాలయంలోని చాంబర్‌లో జిల్లా పోలీసు అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతలను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. అలాగే సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా రంజాన్ ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించే ఈద్గాల వద్ద అదనపు బలగాలను మోహరించాలని చెప్పారు. అనంతరం ముస్లింలందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు ఎస్పీ తెలియజేశారు. పండుగ సందర్భంగా ప్రజలు సహకరించాలని, సామాజిక సమగ్రతను కాపాడేందుకు పోలీసులకు తోడ్పాటును అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

మహబూబ్‌నగర్ : టెలీకాన్ఫరెన్స్ ద్వారా సూచనలిస్తున్న ఎస్పీ జానకి

నారాయణపేట : మాట్లాడుతున్న పేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట : ఈద్గా వద్ద బందోబస్తును పరిశీలిస్తున్న సీఐ, ఎస్సై

నారాయణపేటలో..

నారాయణపేట, మార్చి 30 : ప్రజలందరూ సోదర భావంతో తమ పండుగలను శాంతి యుతంగా జరుపుకోవాలని పేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా జిల్లాలోని ఈద్గాలు, మజీదుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఒకరిని కించపరిచే విధంగా, ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టరాదని, సోషల్ మీడియాపై పోలీసులు నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. సమాజంలో శాంతి స్థాపనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని మజీదులు, బువమ్మ గుట్ట ఈద్గా వద్ద పోలీసులు ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు పరిశీలించి మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ డైవర్షన్, పార్కింగ్, ప్రధాన చౌరస్తాలలో పికెట్ ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట ఏఎస్సై ఆంజనేయులు పాల్గొన్నారు.

పంటలు పుష్కలంగా పండుతాయి


భూత్పూర్‌లో పంచాంగ శ్రవణం వింటున్న నాయకులు

భూత్పూర్, మార్చి 30 : కొత్త తెలుగు సంవత్సరంలో పంటలు పుష్కలంగా పండు తాయని పట్టణ కేంద్రంలోని శ్రీరామ లింగేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు మంజునాథస్వామి తెలిపారు. ఆది వారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వావసు నామ పంచాంగ శ్రవణం నిర్వహించారు. వర్షాలు కూడా పుష్కలంగా కురుస్తాయని, పంటలు బాగానే పండుతాయి, ముఖ్యంగా జొన్న, పత్తి, వరి పంటలకు డోకాలేదని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మురళీధర్‌గౌడ్, బ్రహ్మయ్య, రాములు, యాదయ్య, సురేశ్‌గౌడ్, తిరుపతయ్య గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

నారాయణపేట టౌన్, మార్చి 30 : పట్టణంలోని మూడో వార్డులో ఉన్న బిలాల్ మజీద్ ఆవరణలో ఆది వారం మాజీ కౌన్సిలర్ నారాయణమ్మ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ ఎంతగానో కృషి చేసిందని తెలిపారు. కార్యక్రమంలో బషీర్, ఇస్తాక్, అలీమ్, నజీర్, జాఫర్, నజీర్, అమీరుద్దీన్ పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నారాయణపేట టౌన్, మార్చి 30 : ఏప్రిల్ 5వ తేదీన పట్టణంలో జరిగే ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(టీయూసీఐ) రాష్ట్ర 2వ మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ కోరారు. ఆదివారం పట్టణంలోని భగత్ సింగ్ భవన్‌లో మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహులు, జీపీ కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి నర్సింహులు, జిల్లా కార్యదర్శి రాము, కార్మికులు వెంకటయ్య, గోవిందు, ఆనంద్, అశోక్ పాల్గొన్నారు.

ఈద్-ఉల్ ఫితర్‌కు ఏర్పాట్లు పూర్తి

దేవరకద్ర : ముస్తాబైన ఈద్గా

దేవరకద్ర, మార్చి 30 : ముస్లింల పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని గోపన్‌పల్లి, కోయిల్‌సాగర్, చౌదర్‌పల్లి గ్రామాల్లో ఉన్న ఈద్గాలలో ఈదుల్ ఫితర్ నమాజ్ చదివేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అంజద్ అలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగా సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ఈదుల్ ఫితర్ నమాజ్ గురువారం ఉదయం 9.30 గంటలకు ఈదుల్ ఫితర్ నమాజ్ జరుగుతుందని కావున పరిసర గ్రామాల ముస్లింలు ఈద్గాకు చేరుకోవాలన్నారు.

ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పంటుకొని ఇల్లు దగ్ధం

దగ్ధమైన ఇల్లు

గండీడ్, మార్చి 30 : ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పంటుకుని ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని మన్సూర్‌పల్లిలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మన్సూర్‌పల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి సత్యమ్మ ఉదయం ఉగాది పండుగను పురస్కరించుకొని ఇల్లంత శుభ్రం చేసుకుని పూజ కార్యక్రమం నిర్వహించారు. దేవునికి నైవేద్యం పెట్టేందుకు మోదుగు ఆకులు తీసుకురావడానికి ఇంటికి తాళం వేసి పొలానికి వెళ్లింది. దేవుని వద్ద ఉన్న దీపం పక్కనే ఉన్న ఇతర వస్తువులకు అంటుకుని మంటలు వ్యాపించాయి. ఇంటి లోపల ఉన్న బట్టలు ఇతర వస్తు సామగ్రి అంటుకొని మంటలు ఎగిసి పడడంతో ఇంటి పై కప్పు కూడ అంటుకుని బయటికి పొగలు రావడంతో చుట్టుపక్కల వారు చూసి ఇంటి యజమానికి సమాచారం అందించి ఇంటి తాళం విరగొట్టి లోపల ఉన్న సిలిండర్ ఇతర వస్తువులను బయటకు తీసి మంటలను ఆర్పేశారు. చుట్టుప్రక్కల వారు గ్రామస్తులు అప్రమత్తంగా అప్పటికే ఇంటి పైకప్పుతో పాటు సగం వస్తువులు కాలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు.

గ్రూప్ 1లో 27వ ర్యాంకు

వెంకటేశ్‌ప్రసాద్ సాగర్

మూసాపేట, మార్చి 30 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదివారం విడుదల చేసిన గ్రూప్1 ర్యాంకులో మూసాపేట మండలంలోని నిజాలాపూర్‌కు చెందిన వెంక టేశ్‌ప్రసాద్‌సాగర్ సత్తా చాటుతూ 27వ ర్యాంకు సాధించాడు. నిజాలాపూర్ గ్రామానికి చెందిన యశోద, సత్యయ్య సాగర్ కుమారుడు వెంకటేశ్ ప్రసాద్ సాగర్. సత్యయ్య సాగర్ కొయిల్‌కొండ మండలంలో విద్యుత్‌శాలలో ఏఈగా పనిచేస్తున్నారు. అయితే వెంకటేశ్‌ప్రసాద్ సాగర్ 1, 2వ తరగతి పటాన్‌చెరు పట్టణంలోని శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో, 3వ తరగతి కొత్త కోటలోని జీటీ నారాయణ పాఠశాలలో, 4 నుంచి 10వ తరగతి వరకు మహబూబ్‌నగర్‌లోని చైతన్య సెంట్రల్ స్కూల్ చదినట్లు తెలిపారు. ఇంటర్ ఎంపీసీ అనంతపూర్‌లోని శ్రీ సత్య సాయి కళాశాలలో చదివినట్లు తెలిపారు.

అయితే ఆది వారం విడుదలైన ర్యాంకులో మల్టీజోన్‌లో 12వ ర్యాంకు, తెలంగాణ వ్యాప్తంగా 27వ ర్యాంకు వచ్చినట్లు సత్యయ్య సాగర్ తెలిపారు.

అలరించిన నృత్యాలు, కవితాగానాలు

పాలమూరు, మార్చి 30 : ఉగాది పర్వదిన సందర్భంగా ఆది వారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో సుద్దాల హనుమంతు సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆ వేదిక గౌరవ అధ్యక్షుడు డా.మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయ అనుబంధాలు ఆనందానికి కేంద్రంగా నిలుస్తాయని ప్రస్తుత పరిశోధనలు వెల్లడిస్తున్నాయన్నారు. అంతకుముందే మన సంప్రదాయాలు వాటిని నిజం చేశాయని అన్నారు. అదేవిధంగా విదేశీ సంస్కృతి అధికమవుతుందని, మన సంస్కృతిలోని మాధుర్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ సంగీత నాటక అకాడమి బాద్మీ శివకుమార్ తెలిపారు. అనంతరం కవిత్వాలతో, నృత్యాలతో, పాటలతో అలరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SPOKEN ENGLISH
★ Spoken English for VIPS at Home (Political Leaders / Officers / Business persons) కేవలం 15 రోజుల్లోనే (రోజు 2 గంటలు) మీ ఇంటికే వచ్చి ఈజీగా ఇంగ్లీష్‌లో ఎలా మాట్లాడాలో నేర్పించబడును. Training by A.Venkat Reddy, AVR Institute of Spoken English. Cell No.8187041458.
NT-MBNR

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748